క్లుప్తంగా

దుర్గాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



దుర్గాలమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలో ఆటోనగర్ రోడ్డు వైపు ప్రతిష్టించిన దుర్గాలమ్మ తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు కొల్లి అప్పలరెడ్డి, నావాన సింహాచలం, కొల్లి కుంచారావు, వాకాడ రామిరెడ్డి, యు.రామచంద్రా రెడ్డి, యు.వరహాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం



భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న దేవన్‌రెడ్డి

కూర్మన్నపాలెం: వడ్లపూడి సిద్ధార్థనగర్‌లోని వరసిద్ధి వినాయక, సుబ్రహ్మణ్యేశ్వర సహిత అయ్యప్ప స్వామి ఆలయ 21వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, సిద్ధి బుద్ధి వరసిద్ధి వినాయక కల్యాణ మహోత్సవాలు, లక్ష్మీ గణపతి హోమం శాస్త్రోక్తంగా జరిపించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, బొడ్డ గోవింద్, కోమటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని తల్లికి సాయం అందజేస్తున్న అధికారులు, నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ సింటర్ ప్లాంట్ విభాగంలో వెల్డింగ్ పనులు చేస్తుండగా మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడు గొందేశి రాజు కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. ప్రమాదం అనంతరం జరిగిన చర్చల్లో మృతుడి కుటుంబానికి ఇన్సూరెన్స్‌తో పాటు కాంట్రాక్టర్ నష్టపరిహారం అందించడానికి అంగీకరించారు. ఇందులో భాగంగా విభాగం కాన్ఫరెన్స్ హాలులో విభాగాధిపతి రవిచంద్ర బాబు సమక్షంలో జరిగిన కార్యక్రమంలో మృతుడు రాజు తల్లి మహాలక్ష్మికి కాంట్రాక్టర్ ఎం.రమణరాజు రూ.1.5 లక్షలు అందజేశారు. హెచ్ఆర్ అధికారి చైతన్య, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైల్వే అండర్‌బ్రిడ్జి విస్తరణకు వినతి

అగనంపూడి: జీవీఎంసీ 85, 88 వార్డుల మధ్యలో 12 నిర్వాసిత గ్రామాలు, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి మధ్యస్తంగా ఉన్న మూడ డుగుల అండర్ వంతెనను విస్తరించాలని వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు యలమంచిలి అప్పారావు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కోరారు. లేదా ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్, సోమునాయుడు, నరసింహరాజు, వెంకటరావు, చందు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

అగనంపూడి: ఎంబీఏ పూర్తి చేసిన అభ్యర్థులకు భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందని టీసీఎల్ సీఈవో శివకుమార్ అన్నారు. ఎంబీఏ విద్యార్థులకు అవకాశాలు, సవాళ్లపై దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. సవాళ్లను ఎదుర్కొంటే అవకాశాలు అందిపుచ్చుకోవచ్చన్నారు. ఎంబీఏలో ఫైనాన్స్, మార్కెటింగ్‌కు మంచి డిమాండ్ ఉందన్నారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విజ్ఞాన్ సీఈవో శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం చేసేందుకే 'జగనన్న సురక్ష'

వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవన్‌రెడ్డి



మాట్లాడుతున్న దేవన్ రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు

అక్కిరెడ్డిపాలెం: అర్హత ఉన్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. 69వ వార్డు నాతయ్యపాలెంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వార్డు వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లకు జగనన్న సురక్ష క్యాంపులపై వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నవరత్నాలతో పాటు అనేక పథకాలు అమలు చేస్తోందని, ఏ కారణం చేత అర్హులకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు ప్రతీ ఇంటికీ వెళ్లి, సమస్యలు తెలుసుకుని, జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా సత్వరం పరిష్కరించాలని సూచించారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందించడం ద్వారా పథకాల లబ్ధికి అడ్డంకులు తొలగనున్నాయని చెప్పారు. 8 రోజుల పాటు ఎటువంటి రుసుము లేకుండా ఈ పత్రాలను అందిస్తారని చెప్పారు. క్యాస్ట్, ఇన్‌కం, బర్త్, డెత్, పట్టాదారు పాసుపుస్తకాలు, మ్యారేజ్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, మొబైల్ నంబర్ అండ్ పట్టాదారు ఆధార్ సీడింగ్ ఇన్ ల్యాండ్ రికార్డ్స్, క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డ్ (సీసీఆర్‌సీ) సర్టిఫికెట్లు సంబంధిత దరఖాస్తుతో పాటు వాటికి కావల్సిన నకళ్లను జతచేసి పొందవచ్చన్నారు. గత ప్రభుత్వం 600 హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజా ధనాన్ని లూటీ చేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 98శాతం అమలు చేసిన ఘనత దక్కించుకుందన్నారు. జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగి, ప్రజలు ఆనందంగా ఉంటారన్నారు. వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మైనార్టీ నాయకుడు మహ్మద్ గౌస్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువశ్రీ, కాకి అప్పల రెడ్డి, నాయకులు కమరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ



మహిళకు చీర అందజేస్తున్న మంత్రి రాజశేఖర్

పెదగంట్యాడ: ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ జన్మదిన వేడుకలను ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ వర్కింగ్ యూనియన్ అధ్యక్షుడు కురందాస్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సీతానగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పులి రమణారెడ్డి, మార్టుపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, పెదరెడ్డి, అప్పారావు, రమణ పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ 78వ వార్డు అధ్యక్షుడు గంట్యాడ గోవిందరాజు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

గురు పౌర్ణమి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గ్రామ కమిటీ ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం: జూలై 3వ తేదీన గురుపౌర్ణమిని ఘనంగా నిర్వహించనున్నట్లు 69వ వార్డు షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను ప్రతినిధులు శుక్రవారం తుంగ్లాం చెరువు వద్ద గల సత్యసాయిబాబా ఆలయం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి, నావాన సింహచలం, కొల్లి కుంచారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమం



ఎమ్మెల్యే నాగిరెడ్డి, కార్పొరేటర్ వంశీరెడ్డికి హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

పెదగంట్యాడ: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందజేస్తోందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 74వ వార్డు సిద్దేశ్వరంలో శుక్రవారం ఆయన కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డితో కలసి పర్యటించారు. స్థానిక మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలకు నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని గురించి వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, ఎస్వై నాయుడు, గొరుసు సత్యం, గొందేశి సత్తిరెడ్డి, పూతి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం దిగొచ్చేవరకు పోరాటం



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తిపరంగా ఆటంకాలను సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు కార్మిక శక్తి ఎదుగుదలకు గొడ్డలిపెట్టు వంటివని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో 869వ రోజు శుక్రవారం పలు విభాగాల కార్మికులు పాల్గొని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేవరకు నిరంతరాయంగా పోరాటం చేస్తునే ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు



రిటైర్ అయిన ఉద్యోగులతో విభాగం అధికారులు, సహోద్యోగులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ నుంచి ఉద్యోగ విరమణ చేస్తున్న సివిల్ ఇంజినీరింగ్ విభాగం (సీఈడీ) డీజీఎం పి.ఎస్.ఎన్. రాజు, సీనియర్ మేనేజర్ వరప్రసాద్‌లకు ఘనంగా వీడ్కోలు పలికారు. విభాగంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వారిని ఘనంగా సత్కరించారు. విభాగం అధికారులు మాట్లాడుతూ పలు విభాగాల్లో రోడ్డు అభివృద్ధి చేయడం, బిల్డింగుల నిర్వహణ, క్యాపిటర్ రిపేర్ పనుల్లో ఇద్దరూ విశిష్ట సేవలందించారన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి త్రిపాఠి, పరమట సత్యనారాయణ, శివరామకృష్ణ, బీఎస్ రెడ్డి, కనకారెడ్డి, బద్రు, తిరుపతి రావు, అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాస్టర్ల పట్టాభిషేక ఆరాధనోత్సవం



ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న పాస్టర్లు

అగనంపూడి: జీవీఎంసీ 88వ వార్డు దువ్వాడ సెక్టార్-1 కాలనీలోని క్రీస్తు సువార్త సంఘం ఆధ్వర్యంలో బైబిల్‌పై తర్ఫీదు పొందిన 45 మంది పాస్టర్లకు పట్టాభిషేక ఆరాధన కార్యక్రమం ఘనంగా చేపట్టారు. దువ్వాడలో నిర్వహించిన రెండు రోజుల విమోచనా సభల్లో పాస్టర్ల పట్టాభిషేకం జరిగింది. కార్యక్రమంలో సీఆర్‌సీఐ ఆంగ్లేయన్ చర్చి ఆఫ్ ఇండియా డిప్యూటీ మెట్రోపాలిటన్ ఆర్చ్ బిషప్ విజయరాజు, గాఫ్కం ఆర్చ్ బిషప్ జాన్ సత్యకుమార్, ఐసీఎం ఆర్చ్ బిషప్ జాన్ ఎస్.డి.రాజు పాల్గొని సందేశమిచ్చారు. కార్యక్రమంలో సీఆర్‌సీఐ డయోషిస్ బిషప్ దేశీ రాజు మల్లపు, నతానియల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు సత్కారం



అంగన్‌వాడీ కార్యకర్తను సత్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి ఆర్‌హెచ్‌సీ దిబ్బపాలెం అంగన్‌వాడీ కేంద్రం టీచర్ జాజుల రాజేశ్వరి ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దువ్వాడ రైల్వేస్టేషన్ కన్సల్టెన్సీ కమిటీ సభ్యుడు కొలిపాక అప్పారావు మాట్లాడుతూ సుమారు 21 సంవత్సరాల పాటు అంగన్‌వాడీ కేంద్రం టీచర్‌గా సేవలు అందించిన రాజేశ్వరి బాలలను చక్కటి మార్గంలో నడిపించారన్నారు. కార్యక్రమంలో నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయిని ఎం.శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం

పెదగంట్యాడ: ఆయుష్మాన్ పథకం ద్వారా పేదలకు రూ.5లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలందించనున్నామని బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు తెలిపారు. ఈ మేరకు పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారి డాక్టర్ రమేష్‌బాబుకు శుక్రవారం కరపత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో అనంత మహంతి, గూటూరు శంకరరావు, సత్యనారాయణ, సుజాత పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన



సమారాధనలో పాల్గొన్న భక్తులు

ఉక్కునగరం: స్థానిక సెక్టార్-9 గురజాడ కళాక్షేత్రంలో అన్న సమారాధన ఘనంగా జరిగింది. జగన్నాథస్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్కళ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ముగింపు కార్యక్రమంలో భాగంగా సమారాధన ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 10 వేల మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా త్రిశక్తి భజన మండలి ఆధ్వర్యంలో భజనలు నిర్వహించారు. ఉత్కళ్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు సమారాధన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్షాల ధర్నా

అక్కిరెడ్డిపాలెం: పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఆటోనగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఎం, సీపీఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. సీపీఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ పెంచిన ట్రూ అప్ చార్జీలు, కస్టమర్, ఎలక్ట్రికల్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. సీపీఐ గాజువాక నియోజకవర్గం కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, నాయకులు పల్లేటి పోలయ్య, జి.ఆనంద్, వై.నందన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని తొమ్మిదేళ్ల పాలనపై ప్రచారం

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 86వ వార్డు శాతవాహన నగర్‌లో బీజేపీ నాయకులు గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా పార్టీ నాయకుడు వెన్నెల శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన నిధులు, అభివృద్ధి పనుల గురించి కరపత్రాలను పంచుతూ వివరించారు. కృష్ణంరాజు, రామునాయుడు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతీ గడపలో సమస్యలు పరిష్కరించాలి'



గృహ సారథులతో మాట్లాడుతున్న వాడపల్లి

అగనంపూడి: 'ప్రతీ గడప తట్టాలి. ప్రతీ ఇంట్లో వ్యక్తిగత సమస్యలు తెలుసుకోవాలి. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రత్యేక శిబిరం దృష్టికి తీసుకువెళ్లి వాటిని సత్వరం పరిష్కరించాలి' అని వైఎస్సార్‌సీపీ గాజువాక జేసీఎస్ కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు సూచించారు. 88వ వార్డు దువ్వాడ సెక్టార్-1 సచివాలయ పరిధిలోని వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు దరఖాస్తు చేసి పరిష్కరింపబడని సమస్యలు తెలుసుకోవాలని, అటువంటి వాటిని పరిష్కరించడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో 88వ వార్డు పార్టీ ఇన్‌చార్జి గంధ్రెడ్డి కనక మహాలక్ష్మి నాయుడు, కన్వీనర్లు, గృహసారథులు శనివాడ రాము, పి.లక్ష్మి, హేమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



స్టీల్‌ప్లాంట్ సీఎండీని కలిసిన ఎన్‌జేసీఎస్ సభ్యుడు పాండే

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బీఎంఎస్ స్టీల్ ఫెడరేషన్ కార్యదర్శి, ఎన్‌జేసీఎస్ సభ్యుడు బి.కె. పాండే కోరారు. స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్, డైరెక్టర్ (పర్సనల్) ఎస్.సి. పాండేను ఉక్కు పరిపాలన భవనంలో వారి కార్యాలయాల్లో కలిశారు.వేతన ఒప్పందంలో జాప్యం జరగడం వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే నూతన వేతనాల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మళ్ల జగదీశ్వరరావు, రాష్ట్ర నాయకుడు ఎం.వి.ఎస్. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకు..'



మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్

అగనంపూడి: ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 85వ వార్డు లంకెలపాలెం పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో శుక్రవారం ఆయన పర్యటించారు.ఆరోగ్య శ్రీ పథకంలో ఆపరేషన్ అయిన షరాజ్‌ను పలకరించి, ఆరోగ్యంపై ఆరా తీశారు. పింఛన్ ఇంటికి తెచ్చి ఇస్తున్నారా లేదా అని కాలనీలోని దివ్యాంగుడిని ప్రశ్నించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన సామాజిక భవనం నిర్మాణం పూర్తి చేయడానికి తాను నిధులు అందిస్తానని, అంచనా వేసి చెప్పాలని అధికారులకు సూచించారు. అనంతరం 12 మంది నిరుపేదలకు తక్షణం కుళాయిలు మంజూరు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, ప్రసాద్, 79వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ అప్పికొండ మహాలక్ష్మినాయుడు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ, పెందుర్తి నియోజకవర్గం బీసీసెల్ అధ్యక్షుడు కింతాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

పగిలిన పైపులైన్.. తాగునీరు వృథా



పెదగంట్యాడ: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట, ఫైర్‌స్టేషన్ సమీపంలో తాగునీటి పైపులైన్ పగిలిపోవడంతో తాగునీరు వృథాగా పోయింది. ప్రధాన రహదారిలోని పైపు పగిలిపోవడంతో పెద్దఎత్తున తాగునీరు రోడ్డుపాలైంది. అధికారులు స్పందించి, సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు.